RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్: చెరుకు ఉపేందర్ | సోమవారం 9 డిసెంబర్ 2024

సంపుటి: 2 | సంచిక: 210 | పేజీలు: 4 | వెల: రూ.5/-

## ఆధార్ ఫ్రీ అప్‌డేట్‌కు చివరి ఛాన్స్

### మిగిలింది ఆరు రోజులే!




హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): ప్రస్తుతం ఏ పని చేయాలన్నా ఆధార్ కార్డు ఉండాల్సిందే. అంత ఉపయోగకరమైన ఆధార్ కార్డులో ఒక్క చిన్న పొరపాటు ఉన్నా ముఖ్యమైన పనులు నిలిచిపోవచ్చు. ఈ నేపథ్యంలో ఆధార్ కార్డులో ఉన్న తప్పులను సరిదిద్దుకునేందుకు కేంద్రం అవకాశాన్ని కల్పించింది. డిసెంబరు 14లోపు ఫ్రీగా ఆధార్ అప్‌డేట్ చేసుకునేందుకు కేంద్రం గడువు ఇచ్చింది. అంటే ఆధార్ ఫ్రీ అప్‌డేట్‌కు ఇంకా వారం రోజుల సమయం మాత్రమే ఉంది. ఈలోగా ఆధార్ అప్‌డేట్ చేసుకోకపోతే ఆధార్ సెంటర్‌కు వెళ్లి రూ. 50 చెల్లించి అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. అయితే ఆన్‌లైన్‌లోనే ఈజీగా ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవచ్చు.



## ట్యాంక్ బండ్‌పై ఎయిర్ షో

### ప్రారంభించిన సీఎం

### ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహించిన ఎయిర్ షో ఆకట్టుకుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఎయిర్ షోను ప్రారంభించారు. సీఎంతోపాటు అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఎయిర్ షోను వీక్షించారు. 15 సర్య కిరణ్ విమానాలతో చేసిన విన్యాసాలు సందర్శకులకను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఎయిర్ షోను తిలకించేందుకు భారీ ఎత్తున నగరవాసులు ట్యాంక్‌బండ్ వద్దకు చేరుకున్నారు. కాగా, సీఎం రేవంత్ రెడ్డి నల్ల కళ్లజోడు పెట్టుకుని.. గోధుమ రంగు టీ షర్టులో స్మార్‌లుక్‌లో ఈ కార్యక్రమంలో దర్శనమిచ్చారు. మరోవైపు, ఎయిర్ షోకు సినీ హీరోయిన్లు మీనాక్షి చౌదరి, అంజలితోపాటు మరికొందరు సినీనటులు హాజరయ్యారు. ఇక, హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్‌లో హ్యాండీక్రాఫ్ట్స్, ఫుడ్ స్టాళ్లు ఏర్పాటు చేశారు. కాగా, ఐమ్యాక్స్ గ్రౌండ్స్‌లో గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ మ్యూజికల్ కాన్సర్ట్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. పెద్ద ఎత్తున ప్రజలు హాజరై ఎంజాయ్ చేశారు. కాగా, ఈ కార్యక్రమాలకు భారీ స్పందన వస్తుందని ముందే అంచనా వేసిన అధికారులు పెద్ద త్తున ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ట్యాంక్ బండ్



# కాంగ్రెస్ ప్రభుత్వానిది మూర్ఖపు చర్య




## తెలంగాణ తల్లి రూపం మార్చడంపై కేసీఆర్ తీవ్ర ఆగ్రహం

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): తెలంగాణ తల్లి రూపం మార్చడంపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్పందించారు. 'కాంగ్రెస్ ప్రభుత్వానిది మూరపు చర్య.. ఇది ప్రభుత్వాలు చేయాల్సిన పనులు ఇవేనా.?' అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఎల్పీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశాలకు హాజరవ్వాలని.. అంశాల వారీగా ప్రభుత్వాన్ని నిలదీయాలని దిశానిర్దేశం చేశారు.

**'మార్చుకుంటూ పోతే ఎలా.?'**

ప్రభుత్వాలు సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని.. విగ్రహాలను మార్చుకుంటూ పోతే ఎలా అంటూ గులాబీ బాస్ ప్రశ్నించారు. 'బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ సమావేశాలకు రావాలి. అంశాల వారీగా ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలి. రైతుబంధు తెచ్చిన ఉద్దేశం, ప్రయోజనాలు వివరించాలి. ఉద్యమంలో తెలంగాణ తల్లి అందించిన స్ఫూర్తిని వివరించాలి. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలమైంది. మూసీ, హైడ్రా విషయంలో ప్రభుత్వ వైఖరి, గురుకులాలు, విద్యా రంగంలో వైఫల్యాలను ఎండగట్టాలి. నిర్బంధ పాలన గురించి అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాలి. కాంగ్రెస్ మేనిఫెస్టో ఆధారంగా వైఫల్యాలను ఎత్తిచూపాలి. ఫిబ్రవరి బహిరంగ సభలో సర్కారు వైఖరిని ఎండగడతాం. ఫిబ్రవరి తర్వాత పార్టీలో అన్ని కమిటీలు ఏర్పాటు చేస్తాం. కమిటీల ఏర్పాటు తర్వాత సభ్యత్వ నమోదు ప్రక్రియ చేపడతాం.' అని కేసీఆర్ పేర్కొన్నారు. కాగా, ఇటీవల తెలంగాణ తల్లి కొత్త విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించింది. కుడి చేతిలో తెలంగాణ ప్రజలు అభయహస్తం చూపుతూ.. ఎడమ చేతిలో తెలంగాణలో పండించే ముఖ్యమైన పంటలను ధరించి.. తెలంగాణ ఆడబిడ్డల కట్టు, బొట్టు ఉట్టిపడేలా.. ప్రసన్న వదనంతో నిండైన రూపంలో విగ్రహాన్ని కొలువుదీర్చినట్లు ప్రభుత్వం చెబుతోంది. దీనిపై బీఆర్ఎస్ తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. చేతిలో బతుకమ్మ ఉంటే బీఆర్ఎస్‌కు క్రెడిట్ ఉ ఒటుందని.. కాంగ్రెస్ వాళ్లు కావాలనే తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ తీసేశారు. హస్తం గుర్తు కనిపించేలా తెలంగాణ తల్లి అభయహస్తం ఇస్తున్నట్లు కొత్త రూపం తీసుకొచ్చారని ఆరోపిస్తున్నారు. ఈ విగ్రహం సవతి తల్లి వంటిదని.. అసలైన తెలంగాణ విగ్రహం తమదే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలుగు తల్లి విగ్రహం.. నగలు, కిరీటంతో ఉంటే తెలంగాణ తల్లి విగ్రహం మాత్రం పేదరికంలో కనబడాలా.? అని ప్రశ్నిస్తున్నారు.

**పోటాపోటీగా విగ్రహావిష్కరణలు**

సోమవారం అటు అధికార కాంగ్రెస్, ఇటు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు రెండూ పోటాపోటీగా విగ్రహాలను

..మిగతా 2లో




## టీ ఫైబర్, మీ సేవ యాప్ సేవలు ప్రారంభం

### ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): తక్కువ ధరకే ఇంటర్నెట్ సదుపాయం కల్పించే టీ ఫైబర్ సేవలను ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదివారం ప్రారంభించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రజా విజయోత్సవాల్లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. టీ ఫైబర్ ద్వారా మొబైల్, కంప్యూటర్, టీవీ వినియోగించవచ్చని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ సేవలను పరిశీలించి మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. టీ ఫైబర్ ద్వారా సంగారెడ్డి జిల్లా శ్రీరాంపూర్ వాసులతో ఆయన మాట్లాడారు. మీ సేవ మొబైల్ యాప్‌ను కూడా మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఇందులో కొత్త సేవలను అందుబాటులోకి తెచ్చారు. రైతులకు రుణమాఫీ, బోనస్ కోసం మొబైల్ అప్లికేషన్ ప్రారంభించినట్లు తెలిపారు మంత్రి శ్రీధర్ బాబు. ADex HDFC బ్యాంక్ రైతు రుణాలను రెండు రోజుల్లోనే పొందేలా యాప్ తీసుకువచ్చామన్నారు. మొబైల్‌లోనే మీ సేవ సర్వీసులు పొందేలా యాప్ రూపకల్పన చేశారు. మీ సేవలో

..మిగతా 2లో

## భానూర్ అంబరి యాదగిరి ఇంటికి కాంగ్రెస్ నాయకులు

### 'అంబరి' పదవి విరమణ సందర్భంగా శుభాకాంక్షల వెల్లువ

### ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని అంబరి యాదగిరికి కాటా శ్రీనివాస్ గౌడ్ దంపతుల ఆహ్వానం

**ప్రభాత సూర్యుడు కథనానికి స్పందన**



ప్రత్యక్ష రాజకీయాలలో పాల్గొనండి అంటూ ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ నాయకులు కాటా శ్రీనివాస్ గౌడ్, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కాటా సుధారాణి

పటాన్‌చెరు, (ప్రభాత సూర్యుడు): పటాన్‌చెరు మండల భానూరులో ఉన్న బీడీఎల్, ప్రభుత్వ రంగ సంస్థలో 35 సంవత్సరాలు సుదీర్ఘంగా పరిశ్రమకు సేవలు అందించి, కంపెనీలో తోటి కార్మికుల పక్షపాతి అని, పేరు తెచ్చుకున్న అంబరీ యాదగిరి బీడీఎల్ పరిశ్రమలో ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా కాటా శ్రీనివాస్ గౌడ్ దంపతులు భానూరు అంబరి యాదగిరి ఇంటికి వచ్చి శుభాకాంక్షలు తెలిపారని అంబర్ యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా అంబరీ యాదగిరి మాట్లాడుతూ ప్రభాత సూర్యుడు పత్రికలో ప్రచురితమైన వార్తను అందుకుని వెంటనే స్పందించి భానూరు లోని తన స్వగృహానికి విచ్చేసి తమ దంపతు లకు శుభాకాంక్షలు తెలిపారని, అంబరీ యాదగిరి తెలిపారు. శనివారం కాటా శ్రీనివాస్ గౌడ్‌తో పాటు, సంగారెడ్డి జిల్లా మహిళా

..మిగతా 2లో



## రైతుల కోసం ధరణి కొత్త యాప్, కొత్త చట్టం

### పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): కమిటీ నివేదిక ఆధారంగా ధరణి పోర్టల్‌ను ఎలా ప్రక్షాళన చేయాలో చూస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్: కమిటీ నివేదిక ఆధారంగా ధరణి పోర్టల్‌ను ఎలా ప్రక్షాళన చేయాలో చూస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రైతులకు మంచి జరిగే ప్రతి సూచననూ స్వీకరిస్తామన్నారు. ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు 'మా ప్రభుత్వం వచ్చాక ధరణిలో కొన్ని మార్పులు చేశాం. పోర్టల్ నిర్వహణను ఈ నెల ఒకటో తేదీ నుంచి విదేశీ సంస్థ నుంచి ఎన్‌ఐసీకి మార్చాం. 2020 ఆర్‌వోఆర్ చట్టంలో లోపాలు సరిచేసి 2024 ఆర్‌వోఆర్ చట్టం తెస్తున్నాం. కొత్త చట్టాన్ని రేపటి నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదింపజేస్తాం. ధరణి కొత్త యాప్, కొత్త చట్టం సామాన్య ప్రజలకు చాలా ఉపయోగపడుతుంది" అని అన్నారు. గత ప్రభుత్వం వీఆర్‌వో వ్యవస్థను రాత్రికి రాత్రే రద్దు చేసిందని, కానీ, రెవెన్యూ గ్రామాలకు ఒక అధికారి

..మిగతా 2లో

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# టీ ఫైబర్, మీ సేవ యాప్ సేవలు ప్రారంభం




మొదటి పేజీ తరువాయి...

మరో తొమ్మిది రకాల సర్వీసులను ప్రభుత్వం యాడ్ చేసినట్లు తెలిపారు. గ్యాప్ సర్టిఫికేట్.. సిటిజన్ నేమ్ చేంజ్ వంటి తొమ్మిది రకాల అంశాలను కొత్తగా అందుబాటులోకి తెచ్చామని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. ఇన్ని రోజులు ఫిజికల్‌గా వెళ్లి తీసుకునే అంశాను ఇక నుంచి మీ సేవ యాప్ నుంచే పొందే అవకాశం కల్పించామని మంత్రి తెలిపారు. అన్ని విభాగాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి అభివృద్ధి ముందుకు సాగించాలని పని చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. డ్రగ్స్ కట్టడికి విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించేలా మిత్రా యాప్ రూపొందించామని మంత్రి తెలిపారు. చిన్న, మధ్య తరగతి సంస్థలను ఎంకరేజ్ చేయాలని పదేళ్ల తర్వాత కొత్త ఎంఎస్ఎంఈ పాలసీ తీసుకువచ్చామని చెప్పారు.

# భానూర్ అంబరి యాదగిరి ఇంటికి కాంగ్రెస్ నాయకులు



మిత్ర బృందాలు గుంపుగా వచ్చి ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని ప్రోత్సహిస్తున్న అంబరి యాదగిరి మిత్రబృందం



సమాలోచనలు చేస్తున్న కాటా శ్రీనివాస్ గౌడ్, అంబరి యాదిగిరి

మొదటి పేజీ తరువాయి...

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కాటా సుధారాణి దంపతులతో పాటు కాంగ్రెస్ పార్టీ పెద్దలు తమ ఇంటికి వచ్చి, బీడీఎల్ ప్రభుత్వ రంగ పరిశ్రమలో 35 సంవత్సరాల సేవల తర్వాత ఉద్యోగ విరమణ అన్న వార్తను ప్రభాత సూర్యుడు పత్రికలో చూశామని అందుకే కాంగ్రెస్ పార్టీ తరఫున అభినందించడానికే వచ్చామని అనడం సంతోషంగా ఉన్నదని అన్నారు. ఖాలీగా ఉండకుండా ప్రజా సేవపై దృష్టి పెట్టి ప్రత్యక్ష రాజకీయాలలో చురుకుగా పాల్గొనాలని కాటా శ్రీనివాస్ గౌడ్ దంపతులు అన్నారని తెలిపారు. తమ తండ్రిగారు అయిన అంబరీ రాములు రాజకీయ వారసుడిగా ప్రత్యక్ష రాజకీయాలలో వచ్చి మహోన్నతమైన పదవులు పొంది తండ్రి పేరును చిరస్థాయిగా నిలపాలని అనడం తనకు చాలా సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. కార్మిక నాయకుడిగా, అందరి శ్రేయోభిలాషి గా పిలుస్తే పలికే నాయకుడిగా,సేవా కార్యక్రమాలు చేస్తున్న అంబరీ యాదగిరి, ఉద్యోగ పదవీ విరమణ అయిన కారణంగా ప్రత్యక్ష రాజకీయాలకు వచ్చి, ప్రజాసేవ లో చురుకుగా పాల్గొనాలని సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కాటా సుధారాణి, కాంగ్రెస్ ఇంచార్జ్, అంతర్గత పార్టీ కుమ్ము లాటలలో ఎమ్మెల్యేగా గెలిచి ఓడిన కాటా శ్రీనివాస్ గౌడ్, కాటా సుధారాణి లు అనడంతో రాజకీయ మనో ధైర్యాన్ని ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తలుపులు ఎల్లవేళల మీ కోసం తెరిచి ఉంటాయని, కాటా శ్రీనివాస్ గౌడ్ అనడం తనకు కొండంత ధైర్యాన్ని ఇచ్చిందని అన్నారు. ప్రభాత సూర్యుడు పత్రికలో ప్రచురితమైన వార్తను చూసి చాలామంది స్నేహితులు, జిల్లావ్యాప్తంగా ఉన్న తమ కుల బంధువులు, శ్రేయోభిలాషులు, బీడీఎల్ పరిశ్రమ సహోదరు లు, అన్ని పార్టీల పెద్దలు తన కుటుంబానికి, తనకు అభినందనలు తెలియజేస్తూ ఆహ్వానిస్తున్నారని అన్నారు. తమ కుటుంబం రాజకీయ కుటుంబం అని ఎల్లవేళలా రాజకీయాలలోనే ఉంటామని, రాజకీయ లబ్ధి కంటే ప్రజాసేవకే తమ కుటుంబ సభ్యులు పాటుపడుతారని అందుకే ఇంత ఆదరణ లభిస్తుందని అన్నారు. తొందరలో ప్రత్యక్ష రాజకీయాలలోకి రావడం ఖాయం అన్నారు. తనను కలిసి ఆత్మీయ పలకరింపు కు వచ్చిన కాటా శ్రీనివాస్ గౌడ్, కాటా సుధారాణి, బొల్లారం మాజీ సర్పంచ్, ప్రస్తుత కౌన్సిలర్ చంద్రారెడ్డి, భానుర్ మాజీ సర్పంచ్ శ్రీహరి మేఘమాల, పాటి ఎంపిటిసి శ్రీను, భానూరు గ్రామపంచాయతీ సభ్యులు శివకుమార్, టంగుటూరి శ్రీను, పెద్దాపురం వెంకటేష్, నరేందర్, రవీందర్ రెడ్డి, అంబరీ శీను, అంబరీ భాస్కర్ లతో పాటు మిత్రులు, శ్రేయోభిలాషులు అందరు వచ్చి అభినందించడం సంతోషంగా ఉన్నదని అన్నారు. ప్రజా స్వామిక ఎన్నికల్లో పోటీ చేయడం కూడా ఖాయమని ప్రజా సేవకే తనతోపాటు తమ కుటుంబ సభ్యులు ప్రజా సేవలోనే ఉంటామని, ఉంటారని ప్రభాత సూర్యుడు ప్రత్యేక ప్రతినిధి తో అనడం కొసమెరుపు. తొందర్లో ప్రత్యక్ష రాజకీయాలల్లోకి రావడం ఖాయం అని ప్రజాస్వామ్యబద్ధంగా జరిగే ఎన్నికల్లో పోటీ చేయడం కూడా ఖాయమని ప్రభాత సూర్యుడు ప్రత్యేక ప్రతినిధి తో అంబరి యాదగిరి అనడం హర్షించదగ్గ విషయం.




సంగారెడ్డి పట్టణ బిజెపి కార్యాలయంలో పత్రికా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

# పటాన్‌చెరు ప్రాంతంలో మెట్రో రైలు సాధించడం, నవోదయ స్కూల్ తేవడం బీజేపీ చిత్తశుద్ధికి నిదర్శనాలు

## బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

**హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు):** గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలలో పటాన్ చెరువు మెట్రో రైల్ తేవడం, సంగారెడ్డి లో నవోదయ పాఠశాల సాధించడం తో బిజెపి మెదక్ ఎంపి రఘునందన్ రావు సఫలీకృతం అయ్యారని సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి లో పత్రికా ప్రతినిధులతో జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో మెదక్ నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన రఘునందన్ రావు గెలవడం మెదక్ పార్లమెంట్ ప్రజల అదృష్టంగా భావిస్తున్నామని గోదావరి అంజిరెడ్డి అన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో రఘునందన్ రావు ప్రజలకు కొన్ని వాగ్దానాలు చేసిన మాట వాస్తవ మేనని అన్నారు. అందులో ముఖ్యమైనవి, మియాపూర్ నుండి పటాన్చెరువు వరకు మెట్రో రైలును పొడిగించడం, సంగారెడ్డి కి నవోదయ పాఠశాల ను ఏర్పాటు చేయడం ఈ రెండూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కసిగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు సాధించడం ఆయన పట్టుదలకు నిదర్శనం అని అన్నారు.అతి తొందరలో జహీరాబాద్ లో ఏకలవ్య పాఠశాలను ఢిల్లీ పెద్దలను ఒప్పించి తెనున్నారని అన్నారు.రాజకీయాలలో నికారసు గా ఉండే ఎంపి రఘునందన్ రావు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒకటి ఒకటి గా సాధించుకుపోతాడు అని అందులో ఎటువంటి అనుమానం లేదని అన్నారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పాలన ఏడాది అవుతున్న సందర్భంగా సంబరాల పేరుతో ప్రజలకు మరొకసారి అబద్దాలు చెప్పుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. అందోల్ పక్కనే ఉన్న సింగర్ ప్రాజెక్టు లో సమృద్ధిగా నీరు ఉన్నప్పటికీ అందోల్ నియోజకవర్గ ప్రజలకు మంత్రిగా ఉన్న దామోదర్ రాజనర్సింహా ఆ ప్రాంత ప్రజలకు సాగునీరు అందివ్వ లేక అసమర్థ మంత్రిగా నిల్వనున్నారని అన్నారు.గొప్పలకు పోయి విద్యా, వైద్య రంగాలకు పెద్ద పీట వేస్తామని చెప్పడం ఆయన ద్వంద్వ వైఖరిని అర్థం చేసుకోవచ్చని అన్నారు. గతంలో వైయస్ఆర్ ప్రభుత్వంలో ప్రాథమిక విద్యా శాఖ మంత్రిగా ఉండి ఏమి వెలగబెట్టలేదని ఎద్దేవా చేశారు. జర్నలిస్టులను చిన్నచూపు చూసి కవరేజ్ కోసం వచ్చిన జర్నలిస్టులను బయటకు పంపించడం మంత్రి దామోదరం రాజనర్సింహ అహంకారానికి నిదర్శనమని అన్నారు. అధికారంలోకొచ్చి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంవత్సరకాలం అయితున్నప్పటికీ విద్యారంగానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం వారి విజ్ఞతకే వదిలివేయాలని అన్నారు.గత సంవత్స రకాలం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 6 గ్యారెంటీల అమలును గాలికి వదిలివేసి ఏ మొహం పెట్టుకుని రైతు పండుగను జరుపుకుంటారని అన్నారు. పత్రికా ప్రతినిధుల సమావేశంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మందుల నాగరాజు,పట్టణ అధ్యక్షులు ద్వారక రవి జిల్లా యువమోర్చా అధ్యక్షులు ప్రవీణ్, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి మీనా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# పటాన్‌చెరులో ఉచిత క్యాన్సర్ హెల్త్ క్యాంప్‌కు చక్కటి స్పందన

**పటాన్‌చెరు, (ప్రభాత సూర్యుడు):** పటాన్ చెరువు పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న సాయి గణేష్ హాస్పిటల్ ప్రాంగణంలో ఆదివారం డాక్టర్ రాజ్ కుమార్,డాక్టర్ నాగేష్ డాక్టర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపు కు చక్కటి స్పందన వచ్చిందని డాక్టర్ల బృందం తెలిపింది. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ 1983 నుంచి ఇటువంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. తమ దగ్గరికి వచ్చే రోగులు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ వైద్యం నయం చేసుకోవడానికి సరి అయిన ఆర్థిక స్తోమత లేక మానసికంగా ఇంకా రోగాన్ని పెంచుకుంటున్న సందర్భాలు చాలా చూశామని అన్నారు. అందుకే ఎంతో కొంత సేవ చేయాలని తలంపుతో సాయి గణేష్ హాస్పిటల్ తరపున ఇటువంటి ఎన్నో మెడికల్ హెల్త్ క్యాంపులు నిర్వహించి తమ వంతుగా కొంత ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో మెడికల్ క్యాంపు లను వివిధ ప్రాంతాలలో, జిల్లాలలో నిర్వహిస్తున్నామని అన్నారు. మేము నిర్వహిస్తున్న ఈ మెడికల్ క్యాంపు చెకప్ కు వచ్చే వారి నుంచి ఎటువంటి రూపాయి తీసుకోకుండా ఉచితంగానే అన్ని రకాల టెస్టులు చేసి పంపిస్తున్నామని అన్నారు. రోగం తీవ్ర స్థాయిలో ఉన్న రోగ గ్రస్తుల పై ప్రత్యేక దృష్టి పెట్టి తమకు తెలిసిన హాస్పిటల్ లో మందుల వరకే ఫీజులు చెల్లించేటట్లు చూసి కొంత వరకు వారి ఆర్థిక భారాన్ని తగ్గించిన వాళ్ళం అవుతున్నామని అన్నారు. ఇంకా ముందు ముందు ఇటువంటి మెడికల్ ఉచిత క్యాంపులు నిర్వహిస్తామని ప్రజలందరూ సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు.

# రైతుల కోసం ధరణి కొత్త యాప్, కొత్త చట్టం

మొదటి పేజీ తరువాయి...

ఉండాలని స్థానికులు కోరుకుంటున్నారని చెప్పారు. 2004-2014 మధ్య కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల ఇళ్లు నిర్మించి ఇచ్చిందని మంత్రి పొంగులేటి అన్నారు. అయితే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014- 2023 మధ్య కాలంలో కేవలం 1.52 లక్షల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు మాత్రమే టెండర్లు పిలిచారన్నారు. గత ప్రభుత్వం చేయలేని అభివృద్ధిని.. చేసి చూపించామని, ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహంపైనా భారాస రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. ఫామ్‌హౌస్‌లో కూర్చొని కబుర్లు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. త్వరలోనే సర్వే వ్యవస్థను కూడా పటిష్ఠం చేస్తామని, ఇందుకోసం 1000 సర్వేయర్ల పోస్టులను భర్తీ చేస్తామని పొంగులేటి తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానిది మూర్ఖపు చర్య

మొదటి పేజీ తరువాయి...

ఆవిష్కరించనున్నాయి. సోనియాగాంధీ పుట్టినరోజు, ఏడాది ప్రజాపాలన ముగింపు సంబురాలను ఘనంగా నిర్వహించేలా సర్కారు ఏర్పాట్లు చేస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి.. సచివాలయంలో కొత్త విగ్రహాన్ని ఆవిష్కరించనుండగా.. మేడ్చల్ జిల్లా పాత కార్యాలయంలో తెలంగాణ తల్లి పాత విగ్రహాన్ని కేటీఆర్ పునరావిష్కరించనున్నారు. మరోవైపు, కేసీఆర్‌కు సైతం ప్రభుత్వం విగ్రహావిష్కరణకు రావాలని ఆహ్వానం పంపింది.



తెలంగాణ రాష్ట్రం నుంచి కేంద్రమంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి భక్త శ్రద్ధలతో కేశవరెడ్డి మెమోరియల్ హైస్కూల్ మైదానంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సి, అంజిరెడ్డి,.సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి గార్లు అయ్యప్ప స్వామి పడి పూజలో పాల్గొని అయ్యప్ప స్వామి దీవెనలు పొందిన దృశ్యం.



గోపా రాష్ట్ర, జిల్లాల కార్యవర్గ సభ్యులు గోపా రాష్ట్ర అధ్యక్షుడు అయిన బండి సాయన్నను సత్కరించి, సన్మానిస్తున్న దృశ్యం

# గౌడులు అంటే కల్లు గీసే వారు కారు.. తల రాతలు రాసేవారు అన్నట్లుగా ఎదగాలి

## గోపా రాష్ట్ర అధ్యక్షుడు బండి బండి సాయన్న గౌడ్

**హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు):** గౌడులు అంటే కల్లు గీసేవారు కారు. తల రాతలు మార్చేవారుగా గౌడ యువతి, యువకులు ఎదగాలని, ఆ దిశగా విద్యార్థి యువత ప్రయాణం సాగించాలని గోపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సాయన్న గౌడ్ అన్నారు. వృత్తి పరంగా తాటికల్లు, ఈతకల్లు గీసి జీవనోపాది సాగించే వృత్తి కులం గౌడ కులం అని ముద్ర వేసి అనాదిగా చిన్న చూపు చూస్తూ, గౌడ జాతిని అవమాన పరుస్తున్న సందర్భాన్ని మనం చూస్తున్నాం. ఈ వివక్ష పోవాలి అంటే గౌడ జాతి లో ఉన్న యువతీ, యువకులు ఉన్నత చదువుల పై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలకు ఎదిగిన నాడే గౌడ కులస్తులు గౌరవంగా బ్రతికే రోజు వస్తుందని బండి సాయన్న గౌడ్ అన్నారు.ఆదివారం ఖమ్మం లో గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (GOPA) ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై జిల్లాలో నూతనంగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన గౌడ యువతి, యువకుల ఆత్మీయ సన్మాన సమ్మేళన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై బండి బండి సాయన్న గౌడ్ ప్రసంగించారు. ప్రసంగించారు. నూతనంగా గౌరవ ప్రదమైన ఉ ద్యోగాలు సాధించిన గౌడ విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడారు, పై చదువులకు ఇంటి ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకున్నాప్పటికీ ప్రభుత్వం వసతి గృహాల లో ఉంటూ, ప్రభుత్వం ఇచ్చే స్కాలర్షిప్ పొందుతూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం, పడకుండా సౌకర్యాలను పొంది విద్యపై దృష్టి పెడితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించుకోవడం పెద్ద కష్టతరమైన అంశం కాదని అన్నారు. చట్టసభలలో ప్రజా ప్రతినిధులుగా, పాలన రంగంలో పరిపాలన దక్షకులుగా గౌడ కులస్తులు పేరు తెచ్చుకున్న నాడే సమాజం లో మేము!!! మేమే!!! అనే రీతిలో గౌడ కులస్తులకు గౌరవంతో పాటు కీర్తి లభిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి గుడిశాల వెంకట శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు తాళ్ళపల్లి రామకృష్ణ గౌడ్, చెక్కిళ్ళ మధుసూదన్ గౌడ్, కార్యనిర్వాహక కార్యద ఎల్మకంటి వీరయ్య గౌడ్, గూడెపురి సాయి వేణు గౌడ్, జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్య బాలసాని లక్ష్మీ నారాయణ గౌడ, ఖమ్మం గోపా జిల్లా అధ్యక్షుడు బూడిద శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మరికంటి వెంకటేశ్వర్లు గౌడ్, కోశాధికారి మధు గౌడ్, ఉపాధ్యక్షులు తోడేటి దుర్గాప్రసాద్ గౌడ్, తిరుపతమ్మ గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శి సింగం జనార్దన్ గౌడ్ తదితరులు పాల్గొంటూ ముఖ్య అతిథిగా వచ్చిన గోపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సాయన్నను శాలువాతో కప్పి ఘనంగా సత్కరించడం జరిగింది.

# ట్యాంక్ బండ్‌పై ఎయిర్ షో

మొదటి పేజీ తరువాయి...

పరిసర ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. "నా చేతిలో తెలంగాణ వీలునామా " తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాట్ల పరిశీలన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయ ప్రాంగణ ప్రధాన ముఖద్వారం ముందు తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టాపనకు జరుగుతున్న ఏర్పాట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రితోపాటు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేమ్ నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# ఈ నెల 17న ఏపీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన



**న్యూఢిల్లీ, (ప్రభాత సూర్యుడు):** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17న ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నారు. గుంటూరులోని మంగళగిరి ఎయిమ్స్ వైద్యకళాశాల స్నాతకోత్సవానికి ఆమె రానున్నారు. రాష్ట్రపతి రాక సందర్భంగా జిల్లా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎయిమ్స్‌లో సంబంధిత వైద్యాధికారులతో పాటు నగరపాలక, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించి ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. రాష్ట్రపతి మంగళగిరికి చేరుకుని ఎయిమ్స్‌లోకి వచ్చే మార్గం, తిరిగి వెళ్లే మార్గంలో అధికారికంగా చేపట్టవలసిన భద్రత ఏర్పాట్లను సంబంధిత అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాలని ఆదేశించారు. రాష్ట్రపతి పాల్గొనే సదస్సు ప్రధాన ఆడిటోరియాన్ని పరిశీలించి కార్యక్రమంలో పాల్గొనే వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు . కార్యక్రమానికి అవసరమైన పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ఎల్ఈడీలను ముందుగానే ఏర్పాటే చేసి వాటి పనితీరును సరి చూసుకోవాలని ఆదేశించారు. వీఐపీలు, అధికారులు, ప్రముఖుల వాహన పార్కింగ్ ఏర్పాట్లపై సూచనలు చేశారు.

### ఏడాది పాలనలో పేరువంచ గ్రామ పంచాయితీకి

# ఒక కోటి ఒక లక్ష రూపాయలుతో అభివృద్ధి పనులు

## నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్







**కల్లూరు -ప్రభాత సూర్యుడు:** (ఆదివారం ) కల్లూరు మండలం పేరువంచ గ్రామం లో 25 లక్షలు రూపాయలు తో పనులు ముగింపు దశకు వచ్చన సీసీ రోడ్లు, కొత్తగా 29 లక్షలు రూపాయలు తో సీసీ రోడ్లు శంకుస్థాపన, 25 లక్షలు తో ఎస్సీ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ . అనంతరం ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేరువంచ గ్రామం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ పాలనలో చేసిన గ్రామ అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు గురించి గ్రామ ప్రజలకు తెలియజేసారు. సంక్రాంతి పండుగ తర్వాత రైతు భరోసా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది అని తెలిపారు. త్వరలో ఇందిరమ్మ ఇల్లు నియోజకవర్గానికి 3500 చొప్పున కేటాయించిగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి తో మాట్లాడి నియోజకవర్గం కి ఇళ్ళ మంజూరి సంఖ్య పెంచేలా కృషి చేసి నిర్మాణాలు చేపడతాము అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ, పంచాయతీ ఇంచార్జ్, డి ఈ , పి.ఆర్.ఏ.ఈ, ప్రభుత్వ అధికారులు,కల్లూరు మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు, లక్కినేని కృష్ణ, ఏనుగు సత్యం బాబు, పంచాయితీ కార్యదర్శి రాజు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, పేరువంచ గ్రామ పంచాయితీ కాంగ్రెస్ నాయకులు కీసర మోహన్ రెడ్డి,కీసర మధుసూదన్ రెడ్డి, కీసర శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గం యూత్ జనరల్ సెక్రటరీ పరిమి భరత్, సొసైటీ డైరెక్టర్ జోనబోయిన గోపాల్ రావు,యన్.యస్.యూ.ఐ. కొండపల్లి మురళి, కల్లూరు మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కొట ఉపేందర్(బన్నీ ) కల్లూరు పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పేరువంచ గ్రామ కాంగ్రెస్ నాయకులు,మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బేతవోలు ఎంటర్టైన్మెంట్ గ్రూప్ ద్వారా స్వీట్ బండి సతీష్ కుటుంబానికి చేయూత



**చిలుకూరు (ప్రభాత సూర్యుడు):** చిలుకూరు మండలం బేతువులు గ్రామానికి గత 20 సంవత్సరాల క్రితం రాజస్థాన్ నుంచి వలస వచ్చి స్వీట్ బండి వ్యాపారం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న నిరుపేద బండి సతీష్ హార్ట్ ఎటాక్ తో గత మూడు రోజుల క్రితం మరణించడం జరిగింది. వారికి బేతాళుడు ఎంటర్టైర్మెంట్ గ్రూపు మరియు బేతవోలు గ్రామ ప్రజలు అనాథల అయినటువంటి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం 66,780 చేయడం జరిగింది. ఆర్థిక సాయం చేసిన వారందరికీ బేతవాల్ గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదములు. ఈ కార్యక్రమంలో రామినేని నరసింహారావు, బత్తిని శ్రీనివాస్, బత్తిని వీరస్వామి, నాగుల్ మీర, నజీర్, మహేష్, బుడిగ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# మారెమ్మ తల్లి దేవాలయ మూడవ వార్షికోత్సవం

## యన్. యస్.పి. క్రాస్ రోడ్డు కల్లూరు



**కల్లూరు. ప్రభాత సూర్యుడు:** కల్లూరు యన్. యస్.పి. క్రాస్ రోడ్డు నందు గల మారెమ్మ తల్లి దేవాలయం మూడవ వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక ను ఆవిష్కరణ చేసిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే. 20.12.2024 శ్రీ క్రోధనామ సం"ర మార్గశిర మాస హేమంత ఋతువు దక్షణాయణం శుక్రవారం బహుళ పంచమి ముఖ నక్షత్రం రోజున అమ్మవారి పంచామృత అభిషేకం లక్ష్మి గణపతి పూజ. సాయంత్రం అమ్మవారి కుంకుమ పూజ మంగళ హారితి నిరంజనం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లు మూడురోజులు పాటు జరుగుతుంది కావున భక్తులు ఈ కార్యక్రమానికి పాల్గొనాలని ఆలయ కమిటీ కోరుకున్నారు.

# సంక్రాంతి పండుగ తర్వాత రైతు భరోసా పథకం డబ్బులు రైతుల ఖాతాల్లోకి



**కల్లూరు -ప్రభాత సూర్యుడు:** మండలం పరిధిలో కోర్లగూడెం గ్రామం లో 25 లక్షలు రూపాయలు తో " %ాజ% కమ్యూనిటీ " హాల్ ను ప్రారంభించిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కోర్లగూడెం గ్రామం లో ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో చేసిన గ్రామ అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు గురించి గ్రామ ప్రజలకు తెలియజేసారు.. సంక్రాంతి పండుగ తర్వాత రైతు భరోసా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది అని తెలిపారు. త్వరలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు చేపడతాము అని తెలిపారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు లో భాగంగా గ్రామాల్లో, పట్టణాల్లో అభివృద్ధి పండుగ సంబరాలు ప్రజలు జరుపుకుంటున్నారు అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ, పంచాయతీ ఇంచార్జ్, డి ఈ , పి ఆర్ ఏ ఈ , ప్రభుత్వ అధికారులు,కల్లూరు %ూవీజ% చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, షుగర్ ఫ్యాక్టరీ చైర్మన్ కాస్తల నరేంద్ర,సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు, లక్కినేని కృష్ణ, ఏనుగు సత్యం బాబు, కోర్లగూడెం కాంగ్రెస్ యూవ నాయకులు మట్టా రామకృష్ణ,తోట సుబ్బారావు,కల్లూరు పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# 20 లక్షలతో పల్లె దవఖానా ఆయుష్మాన్ ఆరోగ్య నూతన భవనం





**కల్లూరు-ప్రభాత సూర్యుడు:** మేజర్ పంచాయితీ యన్. ఎస్. పి రోడ్, ప్రతాప్ అపార్ట్మెంట్, పుల్లయ్య బంజర్ రోడ్, ఎల్లంకి ఎస్టేట్, బోడిమల్లె కాలనీ లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన నియోజకవర్గం ఎమ్మెల్యే. యన్. ఎస్. పి రోడ్ లో 20 లక్షలు రూపాయలు తో " పల్లె దవఖానా" ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నూతన భవనం, కల్లూరు లో ప్రతాప్ అపార్ట్మెంట్ రోడ్ లో 38 లక్షలు సీసీ రోడ్లు శంకుస్థాపన కార్యక్రమం,పుల్లయ్య బంజర్ రోడ్ లో 20 లక్షలు రూపాయలు తో పల్లె దవఖానా ఆయుష్మాన్ ఆరోగ్య భవనం, ఎల్లంకి ఎస్టేట్ రోడ్ లో 20 లక్షలు రూపాయలు తో సీసీ రోడ్లు శంకుస్థాపన. అలాగే మండల పరిధిలో బోడె మల్లె గ్రామం లో 20 లక్షలు రూపాయలు తో సీసీ రోడ్లు శంకుస్థాపన చేసిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.

**ఎమ్మెల్యే మాట్లాడుతూ**

మాట్లాడుతూ కల్లూరు మేజర్ పంచాయతీ గ్రామం లో ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో చేసిన గ్రామ అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు గురించి కల్లూరు పట్టణ ప్రజలకు తెలియజేసారు. త్వరలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు చేపడతాము అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ, పంచాయతీ ఇంచార్జ్, డి ఈ , ప్రభుత్వ అధికారులు,కల్లూరు మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,జిల్లా ఆర్యవైశ్య సంఘము అధ్యక్షులు,సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు, లక్కినేని కృష్ణ, ఏనుగు సత్యం బాబు, సత్యనారాయణ రెడ్డి, బాగం ప్రభాకర్ చౌదరి,నగేష్, మట్టా రామకృష్ణ,భైర్ల కాంతారావు,తోట సుబ్బారావు ల తో పాటుగా కల్లూరు పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ కాంగ్రెస్ నాయకులు,మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి బొగ్గు లారీల ద్వారా కిష్టారం నుండి కాకినాడ బొగ్గు రవాణా





**సత్తుపల్లి -ప్రభాత సూర్యుడు:** జలగం వెంగళ రావు ఓపెన్కాస్ట్ నుండి లారీ యూనియన్ ఆధ్వర్యంలో కిష్టారం నుండి కాకినాడ కు లారీల ద్వారా బొగ్గు రవాణా చేయుటకు బొగ్గు రవాణా లారీ యూనియన్ విజ్ఞప్తి మేరకు సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సింగరేణి సీ.ఎం.డి బలరాం నాయక్ గారితో మాట్లాడి లారీలకు లోడింగ్ పర్మిషన్ ఇప్పించారు. సంవత్సరం తర్వాత మళ్లీ లోడింగ్ ప్రారంభించిన సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ తో కొబ్బరికాయ కొట్టించి లోడింగ్ ప్రారంభించారు. అనంతరం లారీ యూనియన్ అసోసియేషన్ వారు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ని శాలువాతో సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కిష్టారం సింగరేణి పి. ఓ నరసింహారావు, లారీ యూనియన్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్‌లో హిట్ అండ్ రన్..

## ఇద్దరు కానిస్టేబుళ్లు దుర్మరణం



గజ్వేల్: సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదివారం ఉదయం పట్టణంలోని జాలిగామ బైపాస్ రోడ్డుపై గుర్తుతెలియని వాహనం ఢీకొని ఇద్దరు కానిస్టేబుళ్లు మృతిచెందారు. మృతులను పరందాములు, వెంకటేశ్‌గా గుర్తింరు. వీరిలో పరందాములు రాయపోల్ పోలీస్ స్టేషన్‌లో, వెంకటేశ్ దౌల్తాబాద్ పీఎస్‌లో విధులు నిర్వహిస్తున్నారు. అయితే వీరిద్దరు ఈసీఎల్‌లో జరుగుతున్న మారథాన్ రన్నింగ్‌లో పాల్గొనడానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదం జరిగింది. కాగా, కానిస్టేబుళ్ల మృతిపై సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబాలను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

సంపాదకీయం EDITORIAL

# సీఎం రేవంత్ వైఖరితో తెలంగాణ ప్రగతి మసకబారింది

## మాజీ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు):** సీఎం రేవంత్‌రెడ్డి అపరిపక్వ వైఖరితో తెలంగాణ ప్రగతి మసకబారిందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి అపరిపక్వ వైఖరితో తెలంగాణ ప్రగతి మసకబారిందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. సీఎం నిర్వహిస్తున్న శాఖల్లోనూ పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంవత్సర పాలనపై 'ఏడాది పాలన-ఎడతెగని వంచన' పేరిట భారాస ఛార్జ్‌షీట్‌ను తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఆయన విమర్శలు గుప్పించారు. "ముగ్గురు మంత్రులున్నా.. ఖమ్మంలో వరద సహాయక చర్యల్లో ప్రభుత్వం విఫలమైంది. వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్తుంటే రాళ్ల దాడి చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం విఫలమైంది. అశాంతి, అలజడితో రాష్ట్రం అట్టుడుకుతోంది. కాంగ్రెస్ హయాంలో 9 చోట్ల మతకలహాలు జరిగాయి. హైడ్రా పేరిట కూల్చివేతలు ప్రారంభించి అరాచకం సృష్టించారు. మద్యం విక్రయాలు పెంచాలని మెమోలు ఇచ్చారు. గాంధీభవన్‌లో ఇచ్చే సూచనల ఆధారంగా చట్టాలు చేస్తున్నారు" అని హరీశ్‌రావు ఆరోపించారు.

# బంగ్లా విపరీత ధోరణి

**రాజకీయ తుఫాను చెలరేగి షేక్ హసీనా ప్రభుత్వం పతనమై వందరోజులు దాటింది. ఈ వంద రోజుల్లో భారత్‌తో సంబంధాలు అంతకంతకూ దిగజారుతున్న సూచనలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి.**



బంగ్లాలో రాజకీయ తుఫాను చెలరేగి షేక్ హసీనా ప్రభుత్వం పతనమై వందరోజులు దాటింది. ఈ వంద రోజుల్లో భారత్‌తో సంబంధాలు అంతకంతకూ దిగజారుతున్న సూచనలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. మైనారిటీ హిందువులపై పెరుగుతున్న దాడులు ఈ పరిస్థితికి కారణమని చెప్పాలి. అంతర్జాతీయ కృష్ణచైతన్య సంస్థ బంగ్లాదేశ్ విభాగం మాజీ సభ్యుడైన చిన్మయకృష్ణ దాస్‌ను ఇటీవల రాజధాని ఢాకాలో దేశ ద్రోహం నేరం కింద అరెస్టు చేయడం దీనికి పరాకాష్ఠ. మతోన్మాద శక్తులు హిందువులపై దాడులకు తెగబడుతుండటాన్ని ప్రశ్నిస్తున్న దాస్‌ను ప్రస్తుత బంగ్లా పాలకులు లక్ష్యంగా చేసుకున్నారు. తీవ్ర అభియోగాలతో ఆయనను జైల్లో పెట్టడమే కాకుండా న్యాయ సహాయం అందకుండా చేయడం ఆందోళన కలిగిస్తున్నది.

హిందువులతో సహా మైనారిటీలు అందరినీ కాపాడాల్సిన బాధ్యత తాత్కాలిక బంగ్లా సర్కారుపై ఉన్నదని భారత్ గుర్తుచేసింది. అయితే ఈ నిరసనలను, నివేదనలను బంగ్లాదేశ్ పట్టించుకున్నట్టు కనిపించడం లేదు. నిజానికి అధికార మార్పిడికి దారితీసిన ఆగస్టు సంక్షోభ కాలంలోనే హిందువులపై మెజారిటీ వర్గీయులైన ప్రజలు అమానుషమైన దాడులకు తెగబడ్డారు. ఆ తర్వాత కూడా చెదురు మదురుగా దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడుల గురించి భారత్‌లో పంపిణీ అవుతున్న సమాచారాన్ని రాజకీయ ప్రచారంగా తాత్కాలిక పాలకుడైన యూనుస్ కొట్టిపారేయడం గమనార్హం.

భారత్ అనుకూల నేతగా పేరున్న షేక్ హసీనాను గద్దె దించడంలో పాక్, చైనా అనుకూల శక్తులు కీలకపాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఆ శక్తులే ఇప్పుడు సైన్యం వత్తాసుతో యూనుస్‌ను ముందు పెట్టుకొని తమ ఎజెండాను అమలుచేస్తున్నాయి. ఆ ఎజండాలో భారత వ్యతిరేక ధోరణి కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. బంగ్లాదేశ్ విముక్తి కోసం పాకిస్థాన్‌పై యుద్ధం సాగించి మహోన్నత త్యాగాలు చేసిన భారత్‌కు ఇది బాధాకరమైన విషయమే. ప్రస్తుతం మన దేశంలో తల దాచుకున్న మాజీ ప్రధాని షేక్ హసీనాను తమకు అప్పగించాలని యూనుస్ జారీచేస్తున్న తాఖీదులు హద్దులు మీరిన ప్రవర్తనగానే భావించాల్సి ఉంటుంది. ఎందుకంటే ఆయన ఎన్నికైన దేశాధినేత కాదు. అంతర్గత, విదేశీ వ్యవహారాలపై తీవ్ర ప్రభావం చూపే నిర్ణయాలు తీసుకునే అధికారం ఆయనకు లేదనేది తెలిసిందే. బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వాలకు మూడు నెలల్లో ఎన్నికలు నిర్వహించడం మినహా మరే పెద్ద బాధ్యతలు ఉండకపోవడం ఆచారంగా వస్తున్నది. కానీ, యూనుస్ ప్రభుత్వం అలాంటి ఉద్దేశమేదీ తనకు లేనట్టుగానే వ్యవహరిస్తుండటం ప్రమాదకరం. నాలుగేండ్ల వరకు తాత్కాలిక ప్రభుత్వం కొనసాగవచ్చని ఆయన విపరీత భాష్యాలు చెప్తున్నారు. గత మూడు ఎన్నికలు (2014, 2018, 2024) అవకతవకలు, బహిష్కరణలతో విమర్శలను ఎదుర్కొన్నాయి.

ఈ నేపథ్యంలో ప్రజలు ఇప్పుడు సజావుగా ఎన్నికలు జరగాలని కోరుకుంటున్నారు. అదే సమయంలో దేశ సమస్యలను ఎదుర్కోవడంలో తాత్కాలిక ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ప్రజలు భావిస్తున్నారు. అల్లకల్లోలమై అరాచకానికి నెలవుగా మారిన బంగ్లాదేశ్‌లో శాంతి, సామరస్యాలను వీలైనంత త్వరలో పునరుద్ధరించి ఎన్నికలు నిర్వహించడం ఒక్కటే ప్రస్తుత సమస్యలకు పరిష్కారం. దేశ భవితవ్యాన్ని నిర్ణయించే బాధ్యతను ప్రజా ప్రభుత్వానికి అప్పగించి పక్కకు తప్పుకోవడమే తన కర్తవ్యమని యూనుస్ ప్రభుత్వం గుర్తించాలి. ఇందుకు అంతర్జాతీయ ఒత్తిడి తీసుకువచ్చేందుకు భారత్ దౌత్యపరంగా కృషి చేయాల్సిన అవసరం ఉన్నది.

# అధిక వాటా సమంజసమా?

**మన దేశం అనాదిగా నిచ్చెన మెట్ల కుల వ్యవస్థలో కూరుకుపోయింది. అయితే, ఈ వ్యవస్థలో దళితులను అట్టడుగు స్థానంలో ఉంచడం దారుణం. తద్వారా దళితవర్గాలు వేల ఏండ్ల నుంచి సామాజిక హక్కులకు నోచుకోక.. అస్పృశ్యత, అంటరానితనాన్ని అనుభవించారు.**



మన దేశం అనాదిగా నిచ్చెన మెట్ల కుల వ్యవస్థలో కూరుకుపోయింది. అయితే, ఈ వ్యవస్థలో దళితులను అట్టడుగు స్థానంలో ఉంచడం దారుణం. తద్వారా దళితవర్గాలు వేల ఏండ్ల నుంచి సామాజిక హక్కులకు నోచుకోక.. అస్పృశ్యత, అంటరానితనాన్ని అనుభవించారు. అందుకే, వారి అభ్యున్నతి కోసం అంబేద్కర్ నాడు రాజ్యాంగంలో 15 శాతం రిజర్వేషన్లు కల్పించారు. షెడ్యూల్డ్ కులాల్లో 59 ఉపకులాలు ఉండగా.. ప్రధానంగా మాదిగ, మాలలు అత్యధికంగా ఉన్నారు. అయితే, వారిలో జనాభాపరంగా అత్యధికంగా ఉండి, వెనుకబడిన కులం మాదిగ.

దేశంలోని వివిధ రాష్ట్రాల్లో మాదిగలను పలు రకాల పేర్లతో పిలుస్తారు. ఉమ్మడి ఏపీలో మాలలతో పోలిస్తే మాదిగలే అత్యధికులు. కానీ, వారు విద్య, ఉద్యోగ, రాజకీయపరంగా వెనుకబడ్డారు. మెజారిటీలైన మాదిగ కులానికి రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లలో తగిన వాటా దక్కకపోవడమే అందుకు ప్రధాన కారణం. ఈ విషయాన్నీ పలు కమిషన్లు కూడా ధృవీకరించాయి. దళిత సామాజికవర్గంలోని మాల, మాదిగ వర్గాల నడుమ అసమానతల కారణంగా ఈ రెండింటి మధ్య వైరుధ్యం పెరిగింది.

ఈ నేపథ్యంలోనే మందకృష్ణ మాదిగ, తదితర మాదిగ మేధావుల నేతృత్వంలో 1994న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పడింది. దీని ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమం మొదలైంది. దీంతో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1996లో వర్గీకరణ అంశంపై జస్టిస్ పి.రామచంద్రమూర్తి కమిషన్‌ను నియమించారు.

వెనకబాటుతనం ఆధారంగా షెడ్యూల్డ్ కులాలను ఏ, బీ, సీ, డీ అనే నాలుగు వర్గాలుగా వర్గీకరణ చేయాలని ఈ కమిషన్ సిఫారసు చేసింది. అంతేకాదు, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను విద్య, ఉద్యోగాల్లో వర్తింపజేయాలని సూచించింది. ఈ కమిషన్ నివేదిక మేరకు 2000 సంవత్సరం నుంచి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలుపరిచారు. దీని ప్రకారం బీ వర్గంలో ఉన్న మాదిగలకు 7 శాతం, సీ వర్గంలో ఉన్న మాలలకు 6 శాతం, ఇతర ఉపకులాలకు మిగతా శాతాన్ని వర్తింపజేశారు. దీంతో కొంతవరకు మాదిగలకు విద్య, ఉద్యోగాల్లో లబ్ధి చేకూరింది.

అయితే, ఎస్సీ కులాల్లో సామాజిక సమానత్వం కోసం అమలుపరిచిన ఉప వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని మాల సోదరులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో ఉమ్మడి ఏపీలో అమల్లో ఉన్న ఎస్సీ ఉప వర్గీకరణను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఇదే ఈవీ చెన్నయ్య వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా-2004 కేసుగా పేర్కొంటారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో మాదిగ ఉప కులాలు నిరసన వ్యక్తం చేసి, వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చాయి. దీంతో 2007లో అప్పటి కేంద్ర ప్రభుత్వం ఉషా మెహ్రా కమిషన్‌ను నియమించింది. రిజర్వేషన్ల వర్గీకరణ అవసరమని ఈ కమిషన్ కూడా నొక్కిచెప్పింది. కానీ, ఓట్ల రాజకీయం కోసం ప్రభుత్వాలు ఇన్నాళ్లు దాటవేశాయి. ఇటీవల స్టేట్ ఆఫ్ పంజాబ్, ఇతరులు వర్సెస్ దేవీందర్‌సింగ్ కేసులో గతంలో ఇచ్చిన తీర్పును పునఃసమీక్షించి 2024 ఆగస్టు 1న రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చని సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. ఈ తీర్పుతో 20 ఏండ్ల నిరీక్షణకు తెరపడింది.

సుప్రీం కోర్టు తీర్పులో పలు విషయాలను ప్రస్తావించింది. ఎస్సీ కులాల్లో ఎక్కువ, తక్కువలున్నాయాని చెప్పింది. సామాజిక, ఆర్థిక స్థితిగతుల గణాంకాలను సేకరించి, వాటి ఆధారంగా వర్గీకరణ చేయాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ తీర్పు తర్వాత మాలల్లో అలజడి మొదలైంది. మాల, మాదిగ సోదరుల మధ్య విమర్శలు తీవ్రస్థాయికి చేరాయి. ఈ రెండు కులాల మధ్య వైషమ్యాలు మరింత పెరిగిపోతుండటం విచారకరం. ఈ విమర్శల పరంపరలో రాజకీయ నాయకులు భాగం కావడం ఆందోళనకరం. మాలలతో పోలిస్తే మాదిగలు వెనకబడ్డారనేది వాస్తవం. మాదిగలు ఇప్పటికీ పారిశుద్ధ్య కార్మికులుగా జీవిస్తున్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో మాదిగలు వెనుకబడ్డారు. వాస్తవానికి, ఏపీలో మాలల జనాభా ఎక్కువ. బ్రిటిష్ పరిపాలనలో ఆంధ్ర ఉన్న సమయంలోనే వీరు విద్య, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకున్నారు. నైజాం పాలనలో ఉన్న మాదిగలు మాత్రం చర్మకార వృత్తికే పరిమితమయ్యారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో మాదిగలు కన్నా తక్కువ సంఖ్యలో ఉన్న మాల సోదరులు రిజర్వేషన్లలో మెజారిటీ వాటాను కోరడం ఎంతవరకు సబబు?

ఏండ్ల నుంచి అణచివేతకు గురైన జాతిగా మాదిగ సమాజం సామాజిక వివక్షను అనుభవిస్తున్నది. అణచివేతకు గురైన వర్గాన్ని, ఆధిపత్యం వర్గంతో సమానం చేయడానికే కదా రిజర్వేషన్లను అంబేద్కర్ కల్పించారు. ఈ క్రమంలో రిజర్వేషన్ ఫలాల్లో కూడా అసమాన పంపిణీ జరగడం వల్ల మరింత నష్టం చేకూరుతుంది. కాబట్టి, జనాభా ప్రాతిపదికన నిష్పక్షపాతంగా ఎస్సీ వర్గీకరణ చేయాల్సిన అవసరం ఉన్నది.



# తెలంగాణ తల్లికి అవమానం

**తెలంగాణ ఉద్యమ సమయంలో మేధావులు ఎంతో మేధోమథనం చేసి సిరి సంపదలకు నెలవైన తెలంగాణ నేలకు తల్లి రూపాన్నిచ్చారు. ఆ తల్లి మెడలో కనకంబు మణిహారం, ఓ చేతిలో జొన్న కంకి, మరో చేతిలో తెలంగాణ సాంస్కృతిక చిహ్నమైన బతుకమ్మ, నెత్తిన బంగారు కిరీటం పెట్టి మన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా, రాజసం ఉట్టిపడేలా, చూస్తేనే చేతులెత్తి మొక్కేలా తెలంగాణ తల్లిని ప్రతిష్ఠించారు.**

నాడు తెలంగాణ ఉద్యమంపై, ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టిన రేవంత్‌రెడ్డి నేడు తెలంగాణ ఆనవాళ్లపై, అస్తిత్వంపై, ఆత్మగౌరవంపై కర్కశంగా దాడి చేస్తున్నారు. పేనుకు పెత్తనం ఇస్తే నెత్తంతా కొరిగిందన్నట్టున్నది ప్రస్తుతం తెలంగాణ పరిస్థితి. తెలంగాణ ఉద్యమ సమయంలో మేధావులు ఎంతో మేధోమథనం చేసి సిరి సంపదలకు నెలవైన తెలంగాణ నేలకు తల్లి రూపాన్నిచ్చారు. ఆ తల్లి మెడలో కనకంబు మణిహారం, ఓ చేతిలో జొన్న కంకి, మరో చేతిలో తెలంగాణ సాంస్కృతిక చిహ్నమైన బతుకమ్మ, నెత్తిన బంగారు కిరీటం పెట్టి మన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా, రాజసం ఉట్టిపడేలా, చూస్తేనే చేతులెత్తి మొక్కేలా తెలంగాణ తల్లిని ప్రతిష్ఠించారు. కానీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికార అహంతో ప్రస్తుత తెలంగాణ తల్లి విగ్రహాన్ని శక్తి హీనంగా, పేదరికం ఉట్టిపడేలా రూపొందించారు. పేద, మధ్యతరగతి, ధనిక వర్గాలనేవి దైవాధీనం. కానీ, మన తల్లి కలలో సైతం ఉన్నతంగానే ఉండాలని కోరుకుంటామన్న విషయాన్ని ఆయన మరిచారు. ఏ కొడుకైనా తన తల్లిని ఉన్నతంగా గౌరవంగా చూడాలనే కలలు గంటాడు. అందుకు తగ్గట్టుగా శ్రమ పడి తన తల్లికి ఆభరణాలు, పట్టువస్త్రాలు సమకూర్చుతాడు. కానీ, రేవంత్‌రెడ్డి తెలంగాణ తల్లి అంటే పేదరికానికి చిహ్నంగా ఉండాలన్న తీరులో రూపొందించారు. మన దేశంలోని 130 కోట్ల భారతీయులు కొలిచే భరతమాత సైతం నెత్తిన కిరీటంతో, ఆభరణాలతో, చేతిలో త్రిశూలంతో నిండుగా అమ్మతనం ఉట్టిపడే ఆహార్యంతో దర్శనమిస్తుంది. తెలుగు తల్లి కూడా అలాంటి ఆహార్యంతో ఉంటుంది. సంపద, శక్తి, సంస్కృతి తొణికిసలాడుతూ దర్శనమిచ్చే తెలంగాణ తల్లిని ముఖ్యమంత్రి పదవి చేపట్టగానే దొరల తల్లి, ఉన్నత వర్గాల తల్లి అంటూ అత్యంత హేయంగా మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి తన అక్కసును వెళ్లగక్కారు. అన్నట్టుగానే ఇప్పుడు ఆ తల్లి రూపాన్ని మార్చేసి పైశాచికానందాన్ని పొందుతున్నారు. బాధ్యత గల ముఖ్యమంత్రి పదవిలో ఉన్న రేవంత్‌రెడ్డి తెలుసుకోవాల్సిన విషయం ఏమంటే తెలంగాణ సమాజం సిరిసంపదలను లక్ష్మీదేవిగా, శక్తిని ఆదిపరాశక్తి దుర్గామాతగా కొలుస్తుంది. తెలంగాణ తల్లి చేతిలో ఉండే బతుకమ్మ సబ్బండ వర్గాలు కలిసిమెలిసి జీవించాలన్న సాంస్కృతిక సందేశం ఇచ్చే చిహ్నం. అడవిలో సహజంగా పెరిగే తీరొక్క పూలను తెచ్చి మన ఆడబిడ్డలు అందమైన బతుకమ్మగా పేరుస్తారు. వాటన్నింటినీ ఒకచోట పేర్చి అందమైన బతుకమ్మకు రూపం పోస్తారు. అంతటి విశిష్టత గల బతుకమ్మను తెలంగాణ తల్లి చేతిలోంచి మాయం చేయడం తెలంగాణ అస్తిత్వాన్ని కనుమరుగు చేసే ప్రయత్నమనే చెప్పాలి. తల్లి ఏ రూపాన ఉన్నా తల్లే. కానీ, రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి ఒక చేతిలో వరి, మొక్కజొన్న పంటను పెట్టి, మరో చేతిని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల చిహ్నమైన హస్తం గుర్తుగా ప్రచారం కోసం ఉంచినట్టు రూపొందించారు. కొత్తగా కచేరీలో చేరిన వాడికి దీర్ఘాలు ఎక్కువ అన్నట్టు కాంగ్రెస్ ఆనవాళ్లను పదిలపర్చడం కోసం రేవంత్‌రెడ్డి పడుతున్న ఆరాటం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తెలంగాణ సంస్కృతిపై, ఆత్మగౌరవంపై రేవంత్‌రెడ్డి వరుసగా దాడులు చేస్తూనే ఉన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీకలైన కాకతీయ కళాతోరణాన్ని, హైదరాబాద్‌కు మకుటం లాంటి చార్మినార్‌ను తెలంగాణ అధికారిక చిహ్నం నుంచి తొలగించేందుకు ప్రయత్నించి భంగపడ్డారు.

ఉద్యమ సమయంలో మార్మోగిన 'జయ జయహే తెలంగాణ' గీతానికి సమకూర్చిన సంగీతాన్ని మార్చారు. ఆ గేయం ఇప్పుడు సినీ పాట తరహాలో ఉన్నదని పలువురు మేధావులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించడం కోసం కేటాయించిన స్థలంలో రాష్ట్రంతో ఎలాంటి సంబంధం లేని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ప్రతిష్ఠించడం అత్యంత హేయనీయం. పద్నాలుగేండ్లు అహరహం పోరాడి తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపిన మహా మనీషి కేసీఆర్. అంతేకాదు, రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పదేండ్లు పనిచేసి తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రపథాన నిలిపిన మహనీయుడు. అలాంటి మహోన్నత వ్యక్తి ఆనవాళ్లు లేకుండా చేస్తానని తరచూ గొప్పలకు పోతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందుకోసం అనేక రకాలుగా ప్రయత్నిస్తున్నాడు. అందులో భాగంగానే తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసేందుకు అనేక తంటాలు పడుతూ అక్కసును వెళ్లగక్కుతున్నారు. ఆఖరికి తన అధికారాన్ని చాటుకోవడానికి అమ్మ రూపంపై కూడా దాడికి తెగబడుతున్నారు.

నాలుగు కోట్ల ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన తెలంగాణ రాష్ట్రాన్ని ఆగమాగం చేస్తూ రేవంత్‌రెడ్డి తన కురచ బుద్ధిని ప్రదర్శిస్తున్నారు. తల్లి రూపాన్ని మార్చడమంటే అది తెలంగాణ అమరవీరులకు జరిగిన అవమానంగానే భావించాలి. ఇలాంటి చిల్లర చేష్టలతో రాష్ట్రాన్ని పాలిస్తే తెలంగాణ చరిత్రలో రేవంత్‌రెడ్డి సాంస్కృతిక విధ్వంసకారుడిగా మిగిలిపోవడం ఖాయం. నాలుగేండ్ల తర్వాత మళ్లీ తెలంగాణ బిడ్డల పేగుబంధమైన బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే మన తెలంగాణ తల్లిని మనం అంగరంగ వైభవంగా పునఃప్రతిష్ఠించుకోవాలని ప్రతినబూనుదాం. జై తెలంగాణ!!

Printed, Published and Owned by CHERUKU UPENDER, Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Tirumala Nagar Colony, Police Lane, Amberpet, Hyderabad - 500 013 Telangana.
Editor: CHERUKU UPENDAR, Publication at HAMSA PUBLICATIONS, H.No: 7-83/2, Hanuman Nagar Colony, Kuntloor, Abdullapurmet Mandal, Hayath Nagar, Pin:501505,
Rangareddy District/Hyderabad City, Telangana. E-mail:upendrabbk@gmail.com RNI: TELTEL12215